REGD. NO. A. 40 — విడి ప్రతి 0-3-0 — శుక్రవారం 14-8-59

# జమీన్ రైతు

సంపుటి 31 ; సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 33

## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

### సోషలిస్టు డెమొక్రటిక్‌పార్టీ శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపజేసు కొనుటకు ప్రయత్నించకుండుటకు కారణం

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా స్వరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ మారిన రాజకీయ పక్షం శాసనసభారంగంలో అయిదుగురు సభ్యులతో ప్రారంభమవుతున్నది. రాష్ట్ర శాసనసభలో మరిముగ్గురు సభ్యులు ఇందులో చేరుతున్నారు. ఈ ముగ్గురిలో ఒకరు భారతీదేవి రంగాగారే. మిగతా ఇద్దరు ఆంధ్ర, తెలంగాణాల ఉపాధ్యాయ నియోజక వర్గాలనుంచి ఎన్నికైన శ్రీ ఎం. వి. శాస్త్రి, శ్రీ కాకోటి నారాయణరావు గారలు.

శ్రీ ఎం. వి. శాస్త్రి రాయిస్టులని ప్రసిద్ధి. రాయిస్టులు కమ్యూనిస్టులకు వ్యతిరేకులు. కాంగ్రెసుకుకూడా వ్యతిరేకులే. ఒకప్పుడు రని భావించలేము. వీరు తోకలవుండి కొన్నాళ్ళపాటు రెండుపార్టీలు సన్నిహితమవడానికి కృషిచేస్తారు. కాని అది ఎక్కువకాలం సాధ్యంకాదు. ఏనాటికైనా సోషలిస్టుపార్టీ విచ్ఛిన్నంకాక తప్పదు. ఏనాడైతే డాక్టర్ లోహియా సోషలిస్టుపార్టీని విచ్ఛిన్నంచేసి ఆంధ్ర సోషలిస్టులను వారు సహజంగా చేరవలసిన ప్రజాసోషలిస్టు పార్టీలో చేరకుండా పి. వి. జి. రాజుగారు నిరోధించారో ఆనాడే ఈ పార్టీ భవిష్యత్తు తేటతెల్లమైంది. ఇప్పటికైనా రాజుగారు, ఆయన అనుయాయులు ప్రజాసోషలిస్టుపార్టీ నాయకత్వంలో తమ స్థానంగురించి యోచించ నలుపదక ధైర్యంగా సోషలిస్టు డెమోక్రటిక్

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ఓడించగలుగుతుందని చెప్పలేక పోయినప్పటికి వచ్చే రెండు సంవత్సరాలలో ఆంధ్ర ప్రాంతంలో స్వతంత్రపార్టీ గణించతగిన రాజకీయశక్తిగా రూపొందుతుందని ఈ పార్టీ నాయకులు, రాజధానిలోని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు. అయితే తెలంగాణాలో ఈ సంస్థకు పునాదులు లభించడం చాలాదుస్తరమే. ఈ పార్టీ ప్రచారంచేసే సిద్ధాంతం మాట ఎలావున్నా దాన్ని కొంతకాలంవరకు పెట్టి పోషించేవారు ఆస్తిపరులే అయివుంటారు. తెలంగాణా గ్రామాలలో ఆస్తిపరులంటే "దొరలు" అన్నమాట. ఈ దొరల పెత్తనం తెలంగాణా రైతుకు తెలియనిదికాదు. వీరు పెట్టే సంస్థలపైన అతనికి అనుమానం భయం పుట్టాయంటే తెలంగాణా వ్యవహారాలు తెలిసినవారెవరైనా అంగీకరిస్తారు. పైగా ఇది కొంతవరకు కమ్యూనిస్టులకు తోడ్పడవచ్చును. (10-8-59)

——

## పార్టీవిచ్ఛిన్నంగాక తప్పదనే అభిప్రాయమేనా?

తీవ్రవాదులుగా, విప్లవకారులుగావున్న శ్రీ శాస్త్రిగారి లాంటివారు స్వతంత్ర పక్షంలో చేరడం కొంత ఆశ్చర్యకరం. అయితే ఇందువల్ల ఆ పార్టీకి కొంత ప్రతిష్ఠ విద్యావంతులలో లభించినా రాజకీయంగా కలిగే ప్రయోజనం అత్యల్పం. అలాగే కాకోటి నారాయణరావుగారు. ఈయన నిష్కళంక నిస్వార్థ దేశాభిమాని. స్వభావసిద్ధంగా ఏపార్టీలోను సంస్థలోను క్రమశిక్షణకులోబడి పనిచేయజాలని వ్యక్తి. ఇలాంటి వ్యక్తిని అభిమానించి గౌరవించేవారుంటారు కాని అనుసరించేవారు వుండరు.

బొంబయి స్వతంత్రపార్టీ కన్వెన్షన్‌కు సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీతరఫున "పరిశీలకులు"గా వెళ్ళివచ్చిన అయిదుమంది తిరిగివచ్చారు. వీరి అభిప్రాయాలను పార్టీ కార్యవర్గంవారు అధికారపూర్వకంగా ఇంకా ప్రకటించలేదు. కాని వెళ్ళినవ్యక్తులు ఎవరో చూస్తే వారి భావాలు ఎలా వుంటాయో కూడా వూహించవచ్చును. లచ్చన్న, ఓబుల రెడ్డి, జాగర్లమూడి చంద్రమౌళి ప్రభృతులు ఇంతకాలం సోషలిస్టులతో కలసివుంటా పార్టీని ప్రజాసోషలిస్టుపార్టీకి అనుబంధించక పోయినట్టయితే కాంగ్రెసేతర సోషలిస్టులందరినీ ఏకం చేయాలనే ఆయన ఆశయం అడియాసకాకతప్పదని చెప్పవలసివుంటుంది. సోషలిస్టు వుద్యమంలో మొదటినుంచి పనిచేసిన పెక్కుమంది పి. వి. జి. రాజు ప్రభృతుల రాజకీయ చాంచల్య కారణంగా అటు కాంగ్రెసులో చేరడమో లేక రాజకీయంగా స్తబ్దులై పోవడమో జరిగింది. ఇకముందు ఈయన ఎంతో ఆశతో, అధికారాలకోసం రాజకీయంగా అడ్డదారి తొక్కుతూ నిర్మించబూనిన సోషలిస్టు డెమాక్రటిక్ పార్టీ కూడా విచ్ఛిన్నమైపోతుంది. ఈ భయం ఈ పార్టీనాయకులకు లేకపోలేదు. అందుకే తమ సంఖ్యాబలం హెచ్చు అయినప్పటికీ తమపార్టీని ప్రధాన ప్రతిపక్షంగా శాసనసభలో గుర్తింపచేసుకోవడానికి వీరింతవరకు ఎలాంటి యత్నమూ చేయలేదు. అఖిలభారత నాయకత్వ హోదాలేని ఈ పార్టీకంటే ఇప్పటికే అయిదుగురు శాసనసభ్యులుగల స్వతంత్ర పార్టీకి రాజకీయప్రతిష్ఠ హెచ్చుగావుందంటే ఆశ్చర్యకరంకాదు.

## ఢిల్లీకి పోతున్న "గోపాలరెడ్డి"

కోయంబత్తూరు సమీపంలోని వరంగలియార్ ఏనుగులక్యాంపు నుండి 4½ సంవత్సరాల వయస్సుగలఏనుగగున్న "గోపాలరెడ్డి" భారత రాజధానికి ప్రయాణం కడుతున్నాడు.

ఈ ఏనుగను మద్రాసుప్రభుత్వం ఢిల్లీకి బహూకరించింది. గత సంవత్సరం జనవరిలో కేంద్ర రివిన్యూ పౌర వ్యయ శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు యీ ఏనుగుల క్యాంపును దర్శించినప్పుడు, యీ గజ రాజుకు "గోపాలరెడ్డి" అని నామకరణంజేశారు. అదికడకు గోపాలరెడ్డిగారున్న చోటుకే చేరుతున్నది.

రామణీయక శిల్ప దృశ్యాలతో - సరిక్రొత్త లెన్సులు - వెస్ట్రెక్సు సౌండ్ సిస్టమ్ - పుష్ బ్యాక్ సీట్లు - ఎగ్‌జాస్టు పంకాలు - లాంజీనుల ప్రత్యేక వసతులతో

నెల్లూరునగరానికి వినూత్నశోభను చేకూర్చే

విజయమహల్




నెల్లూరు జిల్లాకలెక్టరు శ్రీ యం. యం. బేగ్ ఐ. ఏ. యస్. గారిచే

19-8-59 తేది బుధవారం

ప్రారంభోత్సవం జరుపబడును.

ప్రేక్షకులు పాల్గొని, కార్యక్రమమును జయప్రదమొనర్ప ప్రార్థన.

—ప్రొప్రయిటర్స్.

## పెండ్లికట్నం రూ. 58 లు

సౌభాగ్యవతి పెనుబోలు కళ్యాణి, చిరంజీవి తూపిలి చంద్రశేఖర రెడ్డిగారలకు 10 తేదీ నెల్లూరులో జరిగిన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని, వధువు మేనమామ శ్రీ పర్వతరెడ్డి రామారాంరెడ్డిగారు జమీన్ రైతుకు రూ. 58/- లు ఉదారముగ విరాళమిచ్చి సాయపడినందుకు కృతజ్ఞులము.

వధూవరులకు పరమేశ్వరుడు శుభములు నొసగుగాక! —సం. జ. రై.


# జమీన్ రైతు

శ్రీ వికారి, శ్రావణ శుద్ధ ఏకాదశి

14-8-1959 - శుక్రవారం


## ఆగస్టు 15

రేపు స్వాతంత్ర్య దినోత్సవం. భారత దేశం పరబంధనాన్నుండి విముక్తి పొంది నేటితో పన్నెండేళ్లు నిండుతున్నది.

దేశ స్వాతంత్ర్యం కొరకు ఎంతోమంది వీరులు సర్వం త్యాగం చేశారు; కడకు ఎందరో ఆత్మార్పణగూడా చేశారు. ఈ స్వాతంత్ర్య తపస్సు చేసిన మహనీయులలో కొందరికి స్వాతంత్ర్య భానోదయ రేఖలు చూచే భాగ్యం కలిగింది; కొందరు ఆ అదృష్టానికి కూడా నోచుకోనలేదు. ఆ అమరజోదులందరికి అంజలి ఘటించవలసిన దినమిది.

అంతేగాదు, ఇది ఒక దేశము, ఒకజాతి గర్వించదగిన దినంకూడా. స్వాతంత్ర్యాభినివేశం, స్వార్థాన్ని చెంతకు చేరనివ్వలేదు; కుల మత భేదాలను పాటింపజేయలేదు; ప్రాంతీయ తత్వాలకు చోటివ్వలేదు; దేశమంతా ఒకటిగా నిలిచింది; భారతజాతి అంతా ఒకటిగా కలిసింది. అందువల్లనే ఏశక్తులు ప్రజల ఆ వజ్రసంకల్పం ముందు, దృఢదీక్షముందు నిలువలేక పోయినవి. దేశం విముక్తమైంది. ప్రజలు స్వాతంత్ర్య వాయువులు పీల్చినారు. భవిష్యత్ తరాలవారు తాము బానిసలమనే న్యూనభావంతో జీవించవలసిన దురదృష్టం లేకుండా పోయింది. అది మన భాగ్యం.

దేశాన్ని పారతంత్ర్యమునుండి విముక్తిపొందించిన కీర్తి ఆ అమరవీరులది, ఆ దేశభక్తులది. వారిని ఏ అభినివేశము ఏకైక్యపరచి స్వాతంత్ర్య సాధనవైపు సుశిక్షితంగా, సుసంఘటితంగా నడిపిందో; ఏ దీక్ష వారిని విజయులను చేసిందో; ఆ పవిత్రాభినివేశము, ఆ త్యాగదీక్ష, దేశ పునర్నిర్మాణ కృషిలోకూడా ప్రజలను నిస్వార్థులనుగా, సుశిక్షితులనుగా, సుసంఘటితులనుగా నడిపించి, భారతదేశాన్ని తేనె పాలు ప్రవహించే బంగారు భూమిగా చేసి, భారతీయులు సుఖశాంతులతో వర్ధిల్లగలిగేట్లు చేయగలదని ఆశిస్తాము.

అమరవీరుల విశుద్ధ చరిత్ర, అనుపమత్యాగం మనకు మార్గదర్శకం కావాలి. ఆ మహనీయులకు గౌరవపురస్సరంగా ప్రణమిల్లుతున్నాము.

# పెండ్లిండ్ల పురాణం

చిత్రగుప్తుడు

### వేణుగోపాల్ — పద్మావతి

చిత్రజగత్తులో విజయకేతనాన్ని ప్రతిష్ఠించడమే గాదు; విశాల భారతదేశంలో విశేష ఖ్యాతి ఆర్జించిన విజయాధిపతి శ్రీ నాగిరెడ్డి; విజయ భాగస్వామి శ్రీ పుట్టంరెడ్డి రమణారెడ్డి వ్యాపారరీత్యా వేగాక, వియ్యంతో కూడా మమేకమయ్యారు.

వరుడు — నాగిరెడ్డి కుమారుడు. చిరంజీవి వేణుగోపాల్ ('రెడ్డి' అనేమాట తీసివేశారు, స్నేహాలా పిలుచుకోవడానికి — కాదు — నాగిరెడ్డిగారి పుత్రుడు గాదని వ్యక్తపరచడానికి — అనుగుణంగా కాబోలు!). వధువు — కడపజిల్లా మందపంపల్లె వాస్తవ్యులు శ్రీ పుట్టంరెడ్డి రమణారెడ్డి కుమార్తె; అంటే కోవూరు మన శ్రీ పన్నపరెడ్డి సుబ్బరామరెడ్డిగారి కుమార్తె బిడ్డ అన్నమాట; సౌభాగ్యవతి పద్మావతి.

వివాహం జరిగింది — కనులపండువుగా, కళామయంగా, శోభాయమానంగా అలంకరించబడిన విజయానందసూద్యానంలో —

వివాహానికి వచ్చినవారు, 'రిసెప్షను'కు హాజరైనవారు — కాంగ్రెస్, స్వతంత్ర, కమ్యూనిస్టు, ద్రవిడమున్నేత్రకజగం వగైరా పార్టీలకు చెందిన అధికార ప్రముఖులు, అవధిగారి పెద్దలు-మద్రాసు గవర్నరు మేధీ దంపతులు; కేంద్రమంత్రులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, కె. సి. రెడ్డి; ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి; స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి, శ్రీ రంగా; మద్రాసు కార్పొరేషను కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. రామమూర్తి; మద్రాసు మేయరు, మున్నేత్రకజగం నాయకుడు శ్రీ ఏ. పి. అరసు; రక్షణశాఖ కార్యదర్శి శ్రీ కీలుబంకల్లి పుల్లారెడ్డి — అతిథుల సంఖ్య వందలు గాదు, వేలు.

సందేశాలు పంపినవారు — ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మొదలు, ప్రముఖ చిత్ర దర్శకుడు శ్రీ శాంతారాం వరకు వున్నారు.

—తరువాత 7 వ పేజీలో

## 'విజయ' నాగిరెడ్డిగారి కుమారుని వివాహం



చిరంజీవి వేణుగోపాల్—సౌభాగ్యవతి పద్మావతి



మద్రాసుగవర్నర్ శ్రీ మేధీ దంపతులతో నూత్న వధూవరులు



రాజాజీతో నూత్న దంపతులు. రాజాజీకి కుడివైపుననున్నవారు శ్రీ నాగిరెడ్డిగారు

శాసనసభలో నెల్లూరు సభ్యుల ప్రసంగాలు

# విడవలూరు ఆస్పత్రిని ప్రారంభించడంలో ప్రభుత్వ జాప్యం

## —డాక్టర్ కృష్ణారెడ్డి విమర్శ

శాసన పరిషత్తులో గవర్నర్ ప్రసంగాన్ని అభినందిస్తూ, నెల్లూరు - చిత్తూరు వగైరా రాయలసీమజిల్లాల సౌకర్యార్థం రేణిగుంట - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బండిని వేయాలనీ, ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక రైల్వే మండలం ఏర్పరచాలని డాక్టర్ కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గవర్నర్ ప్రసంగంలో కనుపూరు - కావలి కాల్వ తవ్వకాన్ని ఉదహరించనందుకు విచారం ప్రకటించారు. విడవలూరు ఆస్పత్రిని ప్రారంభించుటలో ప్రభుత్వ జాప్యమును విమర్శించారు; అక్కడ కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునైనా ప్రారంభించవలెనని; త్వరగా నెల్లూరు బ్లడ్ బ్యాంకుపని ప్రారంభించేట్లు చూడవలెనని కోరారు. ఇంజనీరింగ్ కాలేజీలలో గనుల లోహశాస్త్రముల కోర్సును ప్రవేశపెట్టించాలనీ; ప్రీయూనివర్సిటీ కోర్సుకు సంబంధించి వెంకటేశ్వర యూనివర్సిటీలో వయఃపరిమితి లేకుండా చేయాలనీ; 20 ఏండ్ల అనుభవమున్న ఉపాధ్యాయులకు, ప్రత్యేక సార్టిఫికెట్ కోర్సులకు వెళ్లకుండానే 7 వ ఫారంలో బోధించుటకు అవకాశం కల్పిస్తూ నిబంధనలను సడలించాలనీ; గౌరవ సివిల్ సర్జన్లు, ఫీజి యిచ్చు విషయంలో మద్రాసు సాంప్రదాయాల ననుసరించాలనీ, వారికి మెడికల్ బోర్డులో సభ్యత్వం కల్పించాలనికూడ డాక్టర్ కృష్ణారెడ్డిగారు కోరారు.

### శ్రీ పంగల్లు కోదండరామరెడ్డి

గవర్నర్ ప్రసంగంపై ప్రతిపాదింపబడిన అభినందన తీర్మానం చర్చపై మాట్లాడుతూ, కావలి - కనుపూరు కాల్వ నిర్మాణాన్ని శ్రీ కోదండరామరెడ్డిగారు అభ్యర్థించారు.

సహకార వ్యవసాయ లాభాల్ని గూర్చి ప్రజలకు బాగా బోధించాలన్నారు. ఈ విషయంలో ఎట్టి నిర్బంధమూ కూడదన్నారు.

### శ్రీ షేక్ మౌలాసాహెబ్

లోయర్ డివిజన్ గుమాస్తాకు నెలకు కనీసం వందరూపాయలు, జవానుకు 60 రూపాయలు జీతం ఉండాలన్నారు.

### శ్రీ దివి కొండయ్య

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల బిల్లుపై మాట్లాడుతూ, పంచాయతీనే ఒక ఎన్నికల నియోజకవర్గంగా పరిగణించి, దామాషా ప్రాతినిధ్య సూత్రాన్ని అనుసరించి ఎన్నిక జరుపవచ్చునని కమ్యూనిస్టు సభ్యులు చేసిన సవరణను బలపరుస్తూ, ప్రత్యక్ష పరోక్ష ఎన్నికలమధ్య యిది మంచి రాజీసూచన అన్నారు.

### శ్రీ జి. యల్లమందారెడ్డి

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, భూస్వాముల ప్రాబల్యం తగ్గించడానికి యీ బిల్లులో సూచనలేమీ లేవన్నారు. పంచాయతీ సమితి అధ్యక్షులను ప్రత్యక్షపద్ధతితో ఎన్నుకోవడం బాగుంటుందనీ, దీనివల్ల ఎన్నికలకు విపరీతంగా డబ్బు ఖర్చవుతుందనుకుంటే, దానికి బదులు పంచాయతీల సభ్యులు సమితి సభ్యులను దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకుంటే బాగుంటుందన్నారు. ఈ బిల్లువల్ల వెనుకబడిన తరగతుల వారికీ, స్త్రీలకూ చాలా అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యులకు ఓటింగుహక్కు యిచ్చి, శాసనసభ్యులకు ఆ హక్కు యివ్వకపోవడం కేవలం వివక్షత చూపడమే అవుతుందన్నారు. అసలు అధికారాలన్నీ కలెక్టర్లకు యిచ్చారనీ, జిల్లా పరిషత్ సభ్యులు ఉత్సవ విగ్రహాలు మాదిరిగా తయారయి, దండలు వేయించుకోడానికీ, ప్రారంభోత్సవాలు చెయ్యడానికి మాత్రమే పనికి వస్తారన్నారు.

### శ్రీ బస్వారెడ్డి శంకరయ్య

ప్రభుత్వ బంజరుభూములనుండి [illegible] వస్తున్న తొలగింపులను గురించి శాసనసభలో జరిగిన చర్చపై మాట్లాడుతూ, భూమిలేని పేదవారు ఆక్రమించుకున్న భూమి, పట్టా యివ్వదగినదా కాదా అని ముందుగా సమగ్ర పరిశీలన జరిపి అధికారులు వ్యవహరించాలని మునుపటి జి. ఓ. లో స్పష్టంగా వున్నా, పట్టా యివ్వదగిన భూములనుండికూడా వెళ్లగొడుతున్నారనీ; నెల్లూరు జిల్లాలో అనేక సంవత్సరాలనుండి భూమిలేని పేదలు సాగుచేసుకుంటున్న భూముల విషయంలో వారికి పినాల్టీలు విధించడమూ, ఎవిక్షన్ నోటీసులు జారీచేయడం జరిగిందనీ, కావున వీటిని ఆపుచేయించవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

—

## వార్తలు-వ్యాఖ్యలు

( 5వ పేజీ తరువాయి )

జోక్యం కల్పించుకొని, అసెంబ్లీని రద్దుచేసింది. ఈ అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో, పుదుచ్చేరి నుండి 22 మంది, కరైకాల్ నుండి 12 మంది, మాహేనుండి 3గురు, యానాంనుండి 3గురు శాసనసభ్యులు ఎన్నుకోబడవలసివుంది. కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ ఇ. గౌబర్ట్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య గారలిరువురూ వేర్వేరు స్థానాలలో పోటీ చేస్తున్నారు. పుదుచ్చేరి యిండియాలో కలిసిపోయి అయిదేండ్లయినా, యింకా చట్టసమ్మతంగా బదిలీజరుగలేదు. ఈ బదిలీని తప్పక సాధిస్తామని అన్నిపార్టీలు ప్రజలకు వాగ్దానం చేసివున్నవి. పుదుచ్చేరికి ప్రత్యేక ప్రతిపత్తిని అట్లే వుంచుతామని కాంగ్రెసు పార్టీ, స్వతంత్ర ద్రవిడనాడులో పుదుచ్చేరిని భాగంగా వుంచుతామని ద్రవిడమున్నేట్ర కజగమ్, ఓటర్లకు వాగ్దానం చేస్తున్నవి. ఈ విషయంలో కమ్యూనిస్టు లెటూ మాట్లాడడం లేదు. కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలమధ్యనే ముఖ్యంగా పోటీ జరుగుతున్నది. కాంగ్రెసు పక్షంవైపే ఓటర్లు మొగ్గుచూపుతున్నారని పరిశీలకుల భావం.

—

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 19 of 56. E. P. 169 of 59.

డాక్టర్ ఆర్. వరదరాజన్—డిక్రీహోల్డరు.

యం. దొరస్వామి అయ్యంగారు . పాకీ . రంగనాయకుల పేట- నెల్లూరు—జె. డెటరు.

యీ నెంబరున డిక్రీబాకీ కట్టనందున నిన్ను అరెస్టుచేయుమని యీ నెంబరున దరఖాస్తు దాఖలు చేసుకొన్నందుకు మీకు నోటీసు నిమిత్తము 5-9-59 తేదికి వాయిదా వేసి యున్నారు. మీకుగల ఆక్షేపణలు పై వాయిదా నాడు హాజరై తెలుపుకోవలయును.

—జె. వి. సుబ్రహ్మణ్యం,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

సహకారం వలన-
వ్యవసాయం బాగుంటుంది

సహకార పద్ధతులలో వ్యవసాయం చేసి ఫలసాయం అధికంగా ఎలా తీయవచ్చునో, పంజాబులోని కర్నాలుజిల్లా రియంయారి గ్రామ రైతులు నిరూపించారు.


ఏడుగురు రైతులు కూడి తమ పొలాలను ఉమ్మడిగా సాగుచేయాలని నిర్ణయించుకున్నారు. ఇది విని గ్రామంలోని మరికొందరు తమ సహకారం తెలుపుతూ ముందుకు వచ్చారు. ఆ విధంగా ఆ గ్రామంలో ఒక సహకార వ్యవసాయ సంఘం ఏర్పడింది.

ఉమ్మడి కృషివలన వారొక ట్రాక్టరు సంపాదించుకోగలిగారు. మేలురకం విత్తనాలు, ఎక్కువగా రసాయనపు ఎరువులు, సంపాదించి ఆధునిక పద్ధతులలో సాగుచేశారు. ఫలితంగా గోధుమపంట దామాషాని ఎకరానికి 1½ మణుగులనుంచి 18 మణుగులకు పెరిగింది.

అధిక ఆదాయం లభించడంతో ఆదిలో వారు చేసిన ఋణం తీర్చివేయగలిగారు.

సహకార సంఘాలను ప్రోత్సహించండి, తద్వారా దేశ కళ్యాణమూ, మీ స్వీయ సంక్షేమమూ సత్వరంగా సాధించండి.

ప్రణాళికకు సహకారం చేయండి-
మీ మేలుకు మీరు కృషిచేయండి



DA-59/164



# ★ ఆంధ్ర శాసనసభ ★

( 5వ పేజీ తరువాయి )

### ప్రతిపక్షాల వాకౌట్

తెలంగాణాలోని పాత పంచాయతీలకు వెంటనే ఎన్నికలు జరుపుతామని ముఖ్యమంత్రి లోగడ శాసనసభలో చేసిన వాగ్దానాన్ని అమలు జరపలేదని ఆరోపిస్తూ అందుకు నిరసనగా కమ్యూనిస్టు శాసనసభ్యులు వాకౌట్ చేశారు. ఈ వాకౌట్‌లో సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీవారూ, స్వతంత్రులూ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంటనే లేచి, తాము చేస్తున్న వాగ్దానాలను నాటికి నాడు పాక్షికంగా అమలుజరుపుతున్నామనీ; తమకు కంచుకోటగా వున్న నల్లగొండజిల్లావంటి ప్రాంతాలలో కమ్యూనిస్టులు పంచాయతీ ఎన్నికలలో ఓడిపోతున్నందువల్ల వారి అక్కసు యిలా వెళ్ళబోసుకొంటున్నారని అన్నారు.

### పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల బిల్లు ఆమోదం

అయిదురోజుల చర్చ అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల బిల్లును ఆంధ్ర శాసన సభ ఆమోదించింది. శాసన పరిషత్తు యిక దీన్ని చర్చించవలసివుంది. బిల్లుపై అనేక వాదోపవాదాలు జరిగాయి. జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఇతోధిక అధికారాలను సభ్యులు తీవ్రంగా విమర్శించారు. అంతేగాక జిల్లా కలెక్టర్లను జిల్లా పరిషత్తుల స్థాయీ సంఘాలకు ఎక్స్ అఫిషియో అధ్యక్షులుగా చేసినందును విమర్శించారు. పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు పరోక్ష ఎన్నికలు జరుపుతున్నందుకు సభ్యులు నిరసించారు. దామాషా ప్రాతినిధ్య సూత్రంపై ఎన్నికలు జరపాలని కోరారు. కాని ప్రభుత్వం దీనిని నిరాకరించింది. జిల్లా బోర్డులకు వుండే అధికారాలయినా జిల్లా పరిషత్తులకు లేవనీ, వీటిని జిల్లా పరిషత్తులు అనడంకంటే సలహా సంఘాలు అంటే సమంజసంగా వుంటుందని శ్రీ యన్. పి. చెంగల్రాయ నాయుడు గారన్నారు.

మహిళలు, షెడ్యూల్డు కులాల ప్రాతినిధ్యాన్ని పెంచే సవరణలను ప్రభుత్వం అంగీకరించింది. స్థానిక సెస్సుపై నూటికి 50 వంతులు సర్చార్జి విధించాలన్న నిబంధనపై, రాశిగా ఎంత సెస్సుపై సర్చార్జి విధించవచ్చునో దానిని విస్పష్టం చేయకుండా సెస్సు విధించేహక్కు వుండాలనిమాత్రమే నిర్వచించేందుకు ప్రభుత్వపక్షం, ప్రతిపక్షాలుకూడ ఆమోదించాయి. రెండు స్థాయీసంఘాలలో ఒకేసభ్యుడు వుండరాదని ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణను సభవారు ఆమోదించారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో యీబిల్లు ఒక ప్రయోగాత్మక చర్య అని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారన్నారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు బిల్లుపై వ్యాఖ్యానిస్తూ అనుకున్నంతగా కాకపోయినా యీబిల్లును కొంత ముందడుగుగానే పరిగణించవచ్చుననీ, కాని ప్రజాప్రతినిధుల కంటే ప్రభుత్వోద్యోగులకే ఎక్కువ అధికారాలు యిచ్చారన్నారు. పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు తగువిధంగా పనిచేయడానికి చాలినంత ద్రవ్యం వాటికి సమకూర్చడం అవసరమని సో. డె. పార్టీ నాయకుడు డా. ఎమ్. చెన్నారెడ్డి గారన్నారు.

### ఇతర బిల్లులు

సహకార భూమితనఖా బ్యాంకుల సవరణబిల్లు ఏ చర్చలేకుండానే శాసనసభలో ఆమోదించబడింది.

### అసెంబ్లీలో స్వతంత్రపార్టీ

శ్రీయుతులు యస్. వి. నాయుడు, పి. రాజగోపాలనాయుడు, నాగినేని వెంకయ్య, బి. వి. శివయ్య, కొల్లా రామయ్య గారలు అయిదుగురు కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి స్వతంత్ర పార్టీలో చేరినట్లు స్పీకర్ ప్రకటించారు.

---

# విదేశవార్తలు

(5వ పేజీ తరువాయి)

### లావోస్ కల్లోలం

ఇండోచైనా రాజ్యాల్లో నొకటైన లావోస్‌లో రాచరిక ప్రభుత్వ సేనలకు పాథెట్ లావో సైన్యానికి మధ్య అంతర్యుద్ధం చెలరేగడంతో, మరలా ఆగ్నేయాసియాలో యుద్ధజ్వాలలు రగుల్కొనే ప్రమాదం ఏర్పడింది. ఇండోచైనా రాజ్యాల్లో ప్రశాంత పరిస్థితులు నెలకొల్పుటకు 1954 లో జెనీవా ఒడంబడిక ప్రకారం, భారతదేశం అధ్యక్షతన ఏర్పడ్డ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం, పాథెట్ లావో సేనలను లావోస్ సైన్యంలో మిళితం చేసుకోవాలని చేసిన సూచనను లావోస్ ప్రభుత్వం అంగీకరించలేదు. తర్వాత పాథెట్ లావో సేనలు సరిహద్దుల్లో గెరిల్లాచర్యలు జరుపుతూ, కడకు అంతర్యుద్ధానికే తలపడినవి. దానితో లావోస్‌లో కల్లోలం ఏర్పడింది. తిరుగుబాటు సేనలకు కమ్యూనిస్టువియత్నాం సహాయమూ, లావోస్ రాచరిక ప్రభుత్వానికి అమెరికా సహాయమూ లభించడంతో, విపత్కర పరిస్థితి ఏర్పడింది. పర్యవేక్షక సంఘం పనిచేయాలని ప్రధాని శ్రీ నెహ్రూ కోరుతున్నారు. కాని ఆ సంఘం పనిచేయడం తన సార్వభౌమత్వానికి భంగకరమని లావోస్ ఆ కోర్కెను తిరస్కరించడం, లావోస్ అంగీకారం లేకుండా పర్యవేక్షక సంఘం పనిచేయరాదని కెనడా బ్రిటన్లు వంతపాడడం విచారకరం. జెనీవా ఒడంబడికను గౌరవించడం, పాటించడం అందరిధర్మం. పర్యవేక్షక సంఘం మరలా పనిచేయడ మొక్కటే లావోస్ కల్లోలమును సమయింప జేయగలదు.

### క్రుశ్చేవ్-ఐక్ సమావేశం

క్రుశ్చేవ్ ఐసెన్‌హోవరులు కలుసుకోబోతున్నారన్న వార్త ప్రపంచ ప్రజలందరికీ సంతోషం కలిగిస్తున్నది. యీ అగ్రనాయకుల సమావేశానికి స్వాగతం చెప్తున్నారు. అమెరికా రష్యా నాయకులలో ఒకరంటే మరొకరికి నమ్మకంలేదు. వారిమధ్యగల అనుమానాలు ప్రపంచ క్లిష్ట సమస్యల పరిష్కారానికి పెద్ద అడ్డంకిగా తయారైనవి. అందువల్ల ఇలాంటి వ్యక్తి సంబంధాలు, ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కారం గాకపోయినా, పరిష్కారానికి తోడ్పడేలాగున వాతావరణాన్ని సృష్టించడానికి తోడ్పడగలవనుటలో ఎట్టి సందేహంలేదు.

### ఐక్ యూరప్ పోతున్నాడు

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినాయర్, ఫ్రాన్సు అధిపతి డీగాలీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఇటలీ ప్రధానితో సంప్రదించడానికి అమెరికా అధ్యక్షులు శ్రీ ఐసెన్‌హోవర్ (ఐక్) యూరప్‌ను ఆగస్టు మాసాంతంలో సందర్శించబోతున్నారు. సోవియట్ ప్రధానితో పరాసరి పశ్చిమ రాజ్యాల అధిపతులు శిఖరాగ్రసమావేశంలో కలుసుకోబోయేముందు, తమలో ఏమైనా భిన్న భిన్న అభిప్రాయాలుంటే తొలగించుకొనుటకు, ఐసెన్‌హోవర్ యూరప్ సందర్శనం తోడ్పడగలదని ఆశించవచ్చు.

---


పసందరకా చిరస్మరణీయమైన ఈరోజున







అత్యంత సుందరమైన వస్త్రాలను తయారుచేయగలరని తరతరాలుగా ప్రపంచమంతటా ప్రసిద్ధిపొందిన మన చేనేత కళాకారులను మనసారా అభినందిద్దాము. వివిధ వర్ణాలలో, అనేక పద్ధతుల నేతలలో విశిష్ట మనోహరమైన చేనేతవస్త్రాలను నేస్తూ తమ పేరు నిలుపుకుంటూన్న దేశంలోని ప్రతి ప్రాంతంలోని కళాకారులకీ హృదయ పూర్వకంగా ప్రశంసిద్దాము.

చేనేత వస్త్రాలు

ఏ సందర్భానికైనా ఎంతో అందంగా ఉంటాయి.

ఆల్-ఇండియా హేండ్‌లూమ్ బోర్డు

షాహిబాగ్ భవనం—విటెట్ రోడ్డు—బొంబాయి

DA 59/136

# భావతరంగాలు

(3వ పేజీ తరువాయి)

సున్నదు. క్షేమంగానుగదా! తన కోర్కె ణాలన్ని, యితరుల కోర్కెలన్ని పరిత్యజించ కుండా, కాంగ్రెస్ పోటీ పెద్దరికంగల పార్టీకి పొడిగాదు!

*

ప్రధాని నెహ్రూ స్వంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు తిరుగా వీధిని బడినవి. ప్రతిపక్షాలు శాసనసభలో మంత్రివర్గంపై అవిశ్వాసం ప్రకటించిన సమయంలోనే, 98 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు తిరుగుబాటు చేయడంకూడా జరిగింది.

కాంగ్రెస్ వాదులలో రాజకీయ పరిజ్ఞానం, సంస్థపట్ల అభిమానం, క్రమశిక్షణ అనేవి ఏమాత్రమున్నా, కేరళ సంఘటన తర్వాత, ఇంత వివేకహీనంగా, ఆత్మవినాశకరంగా వ్యవహరించరు. కాంగ్రెసువాదులు వ్యక్తిగత అభిమాన దురభిమానాలను; స్వలాభాపేక్షలను విస్మరించి, సమైక్యంగా వ్యవహరించవలసిన సంక్లిష్ట సమయమిది. ఒకరికి మన్ననమైన భేదాలున్నా, పార్టీ పరిధులుదాటి, బయటకు తొంగిచూడరాదని తెలియనిది. కాని అధికార వ్యామోహం ముందు, ముఠా రాజకీయాలముందు కాంగ్రెస్ వాదులు యీ బాధ్యతలు గుర్తించే స్థితిలో లేరు.

“మా వాదం వినేదిక్కు లేకుంటే మేము చేయగలిగిందిదే” అని ఒకరంటే, “మాలో ఏ ఒక్కరిమీద చర్యజరిపినా, అందరం బయటకు నడుస్తాం” అని మరొకరు బెదిరిస్తున్నారు. ఇదీ నేడు యు. పి. కాంగ్రెస్ తిరుగుబాటుదార్ల తత్వం.

ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సమయంలోనే, తమకూ విశ్వాసం లేదని శాసనసభలో కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రకటనచేయడం సహించరాని ద్రోహం. ఈ క్రమశిక్షణా రాహిత్యాన్ని కఠినంగా అణచకతప్పదు. దీనితో పాటు యింతమంది సభ్యులు బహిరంగంగా తిరుగుబాటుచేయుటకు పాలకవర్గంలో తీవ్రమైన లోపాలేమైనా వున్నవా అనేదికూడా పరిశీలించడం అవసరం. ఎవరు, ఏవిధంచేతనైనా పదిమందిని చేతపట్టుకొని, అధికారంలో వుంటే, వారిని అనుసరించాలనే కాంగ్రెస్ అగ్రనాయకత్వ బలహీన పాటీకధోరణి, యీ అనర్థాలన్నిటికి హేతువనే సత్యాన్ని గుర్తించకతప్పదు.

అధికారంలో వున్నవారు – అధికారేతరుల మధ్య ప్రతిరాష్ట్రంలో తరచు ఏర్పడుతున్న యీ అఘాతాలను పూడ్చుటకు తగిన మార్గాన్వేషణ జరుగవలసి వున్నది. ఇదిగాకుండా ఎన్ని పైపూత ఐక్యతా ప్రయత్నాలు జరిగినా లాభంలేదు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సమస్యాపరిష్కారంమీద, యితర రాష్ట్రాలలో కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

*

అతి తక్కువవ్యవధిలో అత్యంత ప్రజాదరణను పొందిన స్వతంత్రపార్టీ, ప్రధాని శ్రీ నెహ్రూను కోపావేశుణ్ణి చేస్తున్నది. ఆ పార్టీ విషయంలో, నాయకుల విషయంలో ప్రధాని వుచితానుచిత విచక్షణలేకుండా విమర్శలు సాగిస్తున్నారు. పండిట్జీ తన యీ ఆగ్రహాన్ని, యీ వారంలో, పత్రికలవారిపై కూడా వెళ్లగ్రక్కారు.

పత్రికలవారు స్వతంత్ర పార్టీవద్ద లంచం పుచ్చుకొని ఆ పార్టీని బలపరచారని నెహ్రూ ఒక నీచమైన ఆరోపణ చేశారు. ఇతరపార్టీల పట్ల ప్రధాని అవహేళనం ఎంతగా పెరిగిపోయిందో తెలుసుకొనుటకు యీ ఒక్క విమర్శ చాలు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు నెహ్రూలోటి విశాలహృదయుడు చేయదగినవి గావు. ఇలాంటివి వారి అంతస్తును దిగజార్చేవిగా వుంటవి.

పత్రికలు యిన్ని సంవత్సరాలనుండి కాంగ్రెస్ ను అభిమానించినవి, బలపరచినవి; పార్టీ అధికార పత్రికలకంటె అధికంగా సేవ చేసినవి. గత రెండు ఎన్నికలలో పత్రికల సహకారమే లేకుంటే, కాంగ్రెస్ నేటి స్థితిలో వుండేదికాదేమో! కాంగ్రెస్ సంస్థ, కాంగ్రెస్ నాయకులు లంచాలిచ్చినందువల్ల పత్రికలు యీ విధంగా కాంగ్రెస్ ను బలపరచలేదు. నెహ్రూ యింతవరకు కాదన లేరనుకొంటాము.

కాని పరిస్థితులు మారినవి. సహించ వీలులేని లోపాలు వ్యక్తిగతంగా కాంగ్రెస్ వాదులలో కన్పిస్తున్నవి. విధానాలుకూడా సర్వజన సమ్మతంగా లేవు. ఏ నిర్బంధాలు నిత్యజీవితంలో తనికిరావని భావించి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ఎక్కువగా అభిలషించి, ఏ కమ్యూనిస్టులను వ్యతిరేకించారో, ఆ విధానాన్నే కాంగ్రెస్ మారుపేరుతో ప్రవేశపెడుతున్నది. వ్యతిరేకాభిప్రాయాలను, సలహాలను, మానవులను సానుభూతితో మహాప్రాణ్యాన పూర్వకంగా స్వీకరించలేని పరిస్థితులు కాంగ్రెస్ లో, కాంగ్రెస్ నాయకత్వంలో కలిగినవి. వీటి పర్యవసానమే స్వతంత్రపార్టీ. స్వతంత్రపార్టీ విధానాలతో ఏమాత్రం ఏకీభవించలేనివారుకూడా, కాంగ్రెస్ అంటే గిట్టనివారు కమ్యూనిస్టుపార్టీలోకి వడిచే ప్రమాదం తప్పిపోయిందని, కాంగ్రెస్ ఎదురులేని పాలనకు న్యాయమైన నిర్మాణయుక్తమైన ప్రతిఘటన లభించిందని, సంతోషించారు. ఈ అభిప్రాయాలనే భారతదేశంలోని పత్రికలు ప్రతిబింబింపచేసినవి. ఇది లంచందీసుకొని చేసిన పనిగా ప్రధానికి కనబడిందంటే, కాంగ్రెస్ పట్ల, కాంగ్రెస్ నాయకత్వంపట్ల ప్రజల అనుమానాలు నిక్షేపమైనవి కావని వారు రుజువుచేస్తున్నారన్నమాట.

పండిట్జీ గతంలోకూడా యీ విధంగానే ఒకసారి పత్రికలమీద ఆరోపణలుచేసి, తర్వాత తన పొరపాటును గ్రహించారు. తమకు, తమ ఆలోచనా రీతులకు భిన్నంగా నడిచిన కారణంగానే, మహానాయకులంతటి వారుకూడా యింత సంకుచితంగా భావించడం పత్రికలవారి దురదృష్ట మనుకోవలసి వుంటుంది. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబాలైన పత్రికలమీద యికముందైనా యిలాంటి నీచమైన ఆరోపణలు చేయవద్దని నెహ్రూను సవినయంగా కోరుతున్నాము. రాజకీయ నాయకులలో, పార్టీలలో కొరవడిన నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం యింకా పత్రికల వారిలో పూర్తిగా పోలేదని మనవిచేస్తున్నాము.

*

‘అవతార పురుషుడు’, సోషలిస్టు నాయకుడు శ్రీ పి. వి. జి. రాజుగారు స్వతంత్ర పార్టీని అభివృద్ధి నిరోధక, ఫాసిస్టుపార్టీ అని అభివర్ణిస్తూ, సోషలిజంలో నమ్మకమున్న పార్టీలన్నీ ఏకంకావాలన్నారు.

స్వతంత్రపార్టీపట్ల రాజుగారి అభిప్రాయాలనుగూర్చి యిప్పుడు చర్చించదలచలేదు. స్వతంత్రపార్టీ ఫాసిస్టుపార్టీ అనడం ఏమాత్రం న్యాయంకాదని, అభివృద్ధి నిరోధకమని భావించినందువల్ల, ప్రస్తుతం, పొరపాటుండదని మా అభిప్రాయం. ఏది ఎట్లున్నా నిన్న బొంబాయి సభకు సందేశంపంపిన శ్రీ రాజాగారు; సోషలిస్టు పరిశీలకులను పంపిన రాజాగారు, పదిరోజులు గాకముందే యిలాంటి ప్రకటనలు చేయడం, వారి చిత్తచాంచల్యానికి నిదర్శనం. రాజా స్వతంత్రపార్టీ విధానాలతో ఒకనాడు ఏకీభవించారని మేము చెప్పంగాని, యిటీవల వినోకొన్ని వార్తలవల్ల, వారి రాజకీయధోరణి నిలకడగా వుండడంలేదనిమాత్రం చెప్పక తప్పదు.

రాజాగారి యీ ప్రకటన ఫలితం – ఆంధ్రలో యిటీవల వుద్భవించిన సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ విచ్ఛిత్తి అని చెప్పవలసి వుంటుంది.





నల్లపరెడ్డి బ్రదర్సు, 23, కోడంబాకం స్టేషను రోడ్డు - మద్రాసు-24.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.